## నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22** : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు వెంకటరమణ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులతో పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీవాసులతో వార్డు అభివృద్ధి విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, వార్డు ఇంచార్జి కొప్పునూరి ప్రవీణ్, నేతలు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, ఇబ్రహీం, అందె మెహన్, కరుణాకర్, గంగమోని సత్తయ్య, రాజేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు మోహన్ రెడ్డి, వెంకటేష్, రమేష్ బండారి, అద్దెట్ల రాజు, సాయికృష్ణ, అశోక్, నెహ్రూ నాయక్, మాధవులు యాదవ్, అర్జున్ లక్ష్మణ్, మంగ మధు, నీరటి పాల్గొన్నారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## శ్రీరామచంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం

### ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్ 22, ప్రభాతవార్త** : మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీరామచంద్ర స్వామి వార్షికోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణం, అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాలతో గ్రామం ఆద్యాత్మికతతో విరాజిల్లుతుందని, ప్రజలు ఆలయాలను దర్శించుకుని మానసిక ప్రశాంతత పొందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

ఈ వానా కాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖశాంతులతో జీవించే విదంగా చూడాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దర్శన్, నాయకులు హరత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ

### ..మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి



దేవరయాంజాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముహూర్తం చేసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు,లబ్దిదారుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 22, ప్రభాతవార్త** : తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి ముహూర్తం చేశారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోయించి పనులకు ఆయన ముహూర్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు స్వంతింటి కళ నెరవేర్చేటానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్లంకి భారతి,పాల్గొన్నారు.

## సంకల్ప సభకు తరలివెళ్లిన బిజెపి నేతలు



నగరంలోని సంకల్పసభకు వెళ్లిన బీజేపీ నాయకులు

**మేడ్చల్, జూన్ 22, ప్రభాతవార్త** : నగరంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత సంకల్ప సభకు మేడ్చల్ ఉమ్మడి మండలంలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు తరలివెళ్లారు. మేడ్చల్ పట్టణం నుండి, గుండ్లపోచంపల్లి నుండి బయలు దేరి వివిద వాహనాల్లో సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కిషన్‌రావు, జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హంస కృష్ణ గౌడ్, రజిత వెంకటేష్, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ దాస్, వంశీ విజయ్, నాయకులు లక్ష్మణ్, రాంచంద్రారెడ్డి, విష్ణుగౌడ్, హేమలతారెడ్డి, పుష్పరెడ్డి, వంశీరెడ్డి, బాబు రాజు, రాఘవరెడ్డి, ఈశ్వర్, అనిత, అవినాష్ చారీ, వెంకటేష్, భరత్, ప్రణయ్, సాయి, సురేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



**శామీర్‌పేట, జూన్ 22, ప్రభాతవార్త:** అలియాబాద్ గ్రామానికి చెందిన తంత్రం సత్యనారాయణకు సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో చెక్కును మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అందజేశారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామం నుంచి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆఫీస్‌లో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. పేదలకు వైద్య సేవలు అందించటానికి సిఎం రేవంత్‌రెడ్డి చేయూత నందిస్తున్నారని తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచు కంటం కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు టి.రాము, మాజీడైరక్టర్‌నాగమల్లారెడ్డి, బాలేశ్, జగనమోహన్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగం మైనార్టీలకు రక్షణ కవచం



**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:** మైనారిటీలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను కాపాడటమే నిజమైన ప్రజాస్వామ్యమని కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 219వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ కాంగ్రెస్ సోషల్ మీడియా నుంచి అబ్దుల్‌ఖయ్యూమ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్య విలువలు మైనారిటీలకు రక్షణ కల్పించడం ద్వారా తెలుస్తున్నాయని, అంబేద్కర్ ప్రసాదించిన భారత రాజ్యాంగంతో దేశంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఖయ్యూమ్ సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేసి జైభీం అని నినాదాలు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, మాజీ కౌన్సిలర్‌కడుపొల్ల మల్లేశ్, నాయకులుసలీమ్‌పాషా, రాజేశ్‌కుమార్, రఫీయుద్దిన్, ఎంఎ.ఖలీల్‌అక్రమ్, ఎండి.అక్బర్‌పాషా, అక్బర్, ఫారూఖ్, నయిముద్దిన్, పాషా, జబ్బార్, మాసూమ్, పాసి, రఫీ, విజయ్, రాజు, కృష్ణంరాజు, నర్సింగ్‌రావు, వినోద్‌కుమార్, విష్ణు, నిఖిల్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ అలుపెరుగని పోరాటం

**ఆమనగల్లు, వేం, ప్రభాతవార్త:** విద్యారంగంలో ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంకోసం ఎస్టీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ .సదానందం గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉప సంఘం జరిపిన చర్చలలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్టియు టీఎస్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, ఆమనగల్లు పూర్వపు సమితి ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోకలిసి సదానందం గౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి సదానందం గౌడ్‌మాట్లాడుతూ, ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావలసిన కాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని సదానందం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు, పి ఆర్ సి ని, పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల ఉపాధ్యాయ సంఘంతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘానికి విశేష సేవలు అందించిన, పదవి విరమణ పొందినఉపాధ్యాయులకు అభినందన సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాఆమనగల్లుసెక్టార్ కార్యాలయంను ఎస్టియుకార్యాలయంను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్‌పూర్వ ఉపాధ్యాయ శాసన సభ్యులు శ్రీకత్తి నర్సింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ పి.ప్రవీణ్‌కుమార్, ప్రధానకార్యదర్శిసత్తు పాండు రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎపూర్వ ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, నక్కర కంటి పరమేశ, పున్న గణేష్, రాష్ట్ర బాధ్యులు సుధాకర్, కృష్ణారెడ్డి, భార్గవి, ఆమనగల్లు మండలం అధ్యక్షులు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, మాడుగుల మండల అధ్యక్షులు నవీన్, తలకొండపల్లి అధ్యక్షులు క్రాంతి కుమార్ మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్ ఆమనగల్లు మండల ప్రధాన కార్యదర్శి శ్రీలత, సుజాత పాల్గొన్నారు. .



ఆమనగల్లులో కార్యాలయం ప్రారంభిస్తున్న సదానందగౌడ్

## స్థానిక సంస్థల ఎన్నికలలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలి



### రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్

**పెద్దేముల్, జూన్ 22, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలైన జడ్‌పిటిసి, యంపిటిసి, సర్పంచ్ ఎన్నికలలో ముస్లీంలకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మైనార్టీ హక్కులపోరాటసమితిఅధ్యక్షుడుఅబ్దుల్ వహాబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో నూతనకమిటి ఏర్పాటుతోపాటు మైనార్టీలకరాజకీయచైతన్యం పెంపొందించడం, విద్య, వైద్యం, ఉపాధిరంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్న అంశాలపైచర్చ నిర్వహించారు. పెద్దేముల్ మండల నూతన కమిటి అధ్యక్షుడిగా అఫ్రోజ్‌ఖాన్, జనరల్ సెక్రటరిగా మహ్మద్ మహమూద్, యూత్ ప్రెసిడెంట్ రహీమ్, వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీక్, వికారాబాద్‌కన్వీనర్ యంకే. ఖదీర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ వహబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 14 శాతం ముస్లీం ఉన్నప్పటికి వారిని రాజకీయ పార్టీలన్ని కేవలం ఓటు బ్యాంకుగావినియోగిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోదుల్లా తెలంగాణ ఉద్యమంలో కూడాముస్లీంలు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వారికి సరైన గుర్తింపు ఇవ్వకుండా అధికార పార్టీలు మోసం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తు ఒక ముస్లీం మంత్రిని కూడా కేబినెట్‌లో చేర్చకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ముస్లీంలకు హోంశాఖ, లేదా ఉప ముఖ్యమంత్రిపదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ వసీమ్ మాట్లాడుతూ మైనార్టీల రాజకీయ సాధికారతపై తన అభిప్రాయాలను వ్యక్తంచేశారు. తాండూరు కన్వీనర్ సమియొద్దిన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీక్, తాండూరు టౌన్‌ప్రెసిడెంట్‌అబ్రార్‌లాలా, అబ్దుల్‌వాజీద్ పాల్గొన్నారు. సోషల్ మీడియా క్రీయాశీలుడైనఅవిజ్‌నుపూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

## మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:** మహిళలకు కుట్టుయంత్రాలతో స్వయం ఉపాధిలభిస్తుందని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌కు చెందిన 21 మంది మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లు అందించడం ద్వారా వారికి వృత్తి పరమైన నైపుణ్యత పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి కల్పించి వారికి ఆర్థిక సహకారం చేస్తారని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజిబుద్దిన్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీవార్డు సభ్యులుకంచర్ల వెంకట్‌రెడ్డి,



వివి.వెంకటనారాయణ, కొరుబోతునాగరాజు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బొక్కసంజీవరెడ్డి, మైనారిటీసెల్‌జిల్లానాయకులు ఎంఎం. రహమాన్, ఎండి.సిరాజుద్దిన్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, రఫియుద్దిన్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### లగచర్ల సురేష్ ముదిరాజ్

**దుద్యాల్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ ముదిరాజ్ సంఘం నిర్ణయం మేరకు కొడంగల్ నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజలతో భారీ బహిరంగ సభ ను ఏర్పాటు చేయ నున్నట్లు లగచర్ల సురేష్ ముదిరాజ్ తెలిపారు. నియోజకవర్గంలోని ముదిరాజులందరూ సంఘటితమై సభలో పాల్గొని సభ ను విజయవంతం చేయాలని హైదరాబాద్ ముదిరాజ్ సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లగచర్ల సురేష్ ముదిరాజ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ ముదిరాజ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటయ్య ముదిరాజ్, చండీ ముదిరాజ్ మత్స్యకార సంఘం అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్, ఓయూ జెఏసీ




నాయకులు భీమసేన్ ముదిరాజ్, కొడంగల్ ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.16 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

**బోడుప్పల్, జూన్ 22, ప్రభాతవార్త:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ రెడ్డీస్ కాలనీలో ఆదివారం సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.16 లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్,



.రెడ్డీస్‌కాలనీలో సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేస్తున్న వజ్రేశ్‌యాదవ్, అజయ్‌యాదవ్, నర్సింహ్మారెడ్డి, కిషోర్‌గౌడ్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, ఎంసీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ ప్రధానకార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండుగౌడ్‌లు కొబ్బరికాయలు కొట్టి జేసీబీతో రోడ్డు పనులను ప్రారంభింపజేశారు. ఈసందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ దుర్గమ్మ పాండుగౌడ్ మాట్లాడుతూ 15వ డివిజన్ ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్పొరేటర్ నిధుల విడుదల చేయడంలో తీవ్ర అన్యాయం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బోడుప్పల్ మేయర్‌గా తోటకూర అజయ్‌యాదవ్ డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతుందని, 15వ డివిజన్ అన్ని కాలనీల్లో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పదవితో నిమిత్తం లేకుండా డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని దుర్గమ్మగౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బోడుప్పల్ నగర ప్రధానకార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి, 15వ డివిజన్ నాయకులు, రెడ్డీస్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ మీట్‌లో ప్రొఫెషనర్స్‌కు, బిజెపి నాయకులకు ఘనసన్మానం



మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృత్తిపరమైన సమావేశంలో బిజెపి నాయకులకు సన్మానించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త:**

ప్రొఫెషనల్ మీట్ (వృత్తిపరమైన సమావేశం) మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో ప్రొఫెషనర్స్‌కు, బిజెపి నాయకులకు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. వికసిత్ భారత్ ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా జిల్లాలోని దమ్మాయిగూడలో వృత్తిపరమైన సమావేశం జరుగగా దీనిలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. అయితే డాక్టర్లు, అడ్వకేట్స్, టీచర్స్, సైంటిస్ట్సు, విశిష్ట వ్యక్తులకు, బిజెపి నాయకులకు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కొమ్మిడి శోభారెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కె.విజయకుమార్, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, మహిళామోర్చ నాయకురాలు సుగుణరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు గోనెశ్రీనివాస్, గాలి సంపత్‌యాదవ్, రవీందర్‌గౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు తోట నరేశ్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు బుధవరం లక్ష్మీవేణుగోపాల్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు పవన్‌రెడ్డి, రాష్ట్ర మహిళామోర్చ నాయకురాలు పద్మారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీమంతుల ప్రగతి, నాయకులు, రాష్ట్రనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండలాల, మున్సిపాల్టీల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్పోరేషన్ల పార్టీ అధ్యక్షులు దమ్మాయిగూడ మున్సిపాల్టీ బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొందుర్గులో శాఖాహార ర్యాలీ




**కొందుర్గు, ప్రభాతవార్త, జూన్22** : ప్రతి మనిషి శాఖాహారం తినడం జీవన విధానం కావాలని భగవద్గీత, వేదాలు, ఉపనిషత్తులు బోధిస్తున్నాయని ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి, జిల్లా అధ్యక్షుడుశంకర్ అన్నారు. మాంసాహారంతినడంవల్లశరీరంలో విషతుల్య మైన రసాయనాలు విడుదల అవుతాయని అన్నారు. స్థానిక పిరమిడ్ మాస్టర్లు జ్యోతి యాదయ్య దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం కొందుర్గు పట్టణంలో శాఖాహార ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిరమిడ్ మాస్టార్లు శాఖాహారం యొక్క విశిష్టతను తెలియజేశారు. గాంధీ అహింసామార్గం, అంబేద్కర్ ఆశయం అహింస, రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, పత్రీజీ, ఋషుల మయార్గం అయిన శాఖాహార జీవితంగడపాలని పిలుపునిచ్చారు. మాంసాహారంతోపోల్చితే శాఖాహారంలో అనేకరెట్లశక్తి ప్రొటీన్లు, విటమిన్లు ఉంటాయని అన్నారు. ధ్యానము శాఖాహార జీవితంద్వారా ఆరోగ్యమైన, ఆనందమైనజీవితంగడపవచ్చని తెలిపారు. బాలకృష్ణారెడ్డి, విష్ణుబాబు, దయానంద్, లావణ్య, నవీన్, ప్రవీణ్, శైలజ, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, స్వాతి, జ్యోతి, జంగయ్య, నరసింహులు, సువర్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:**

వర్షాకాలం దృష్ట్యా చేపడుతున్న కరెంట్ నిర్వహణ పనులు కారణంగా సోమవారం కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి ఎదులాబాద్ ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని చందుపట్లగూడ వ్యవసాయానికి, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, పోతరాజుగూడెం, కొత్తగూడెంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, 11 కెవి చందుపట్లగూడ ఫీడర్ పరిధిలోని చందుపట్లగూడ, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, పోతరాజుగూడెం, కొత్తగూడెంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని రైతులు, వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.



రూ.15లక్షల విరాళం అందిస్తున్న భక్తులు

## మల్లన్న సన్నిధిలో గదుల నిర్మాణానికి విరాళం

**కొమురవెల్లి, జూన్ 22, (ప్రభాతవార్త) :** శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో నిర్మిస్తున్న 100 గదుల సత్రంలో భాగంగా ఒక గది నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ బొడ్డుల రామన్‌దేవిక దంపతులు ఆదివారం ఈవో అన్నపూర్ణ చేతుల మీదుగా రూ.15 లక్షల విరాళం అందజేశారు.అనంతరం డాక్టర్ రామన్‌దేవిక దంపతులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అర్చకులు డాక్టర్ దంపతులకు స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రంతోపాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు సురేందర్‌రెడ్డి, శ్రీరాములు, అర్చకులు అంజనేయులు, పడుగన్నగారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు



మంత్రి, ఎమ్మెల్యేను సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

**బెజ్జంకి, జూన్ 22, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియామకమైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మొదటిసారి హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తుండగా ఆదివారం బెజ్జంకి క్రాసింగ్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,నాయకులు బైర సంతోష్, అక్కరవేణి పోచయ్య, గూడెల్లి శ్రీకాంత్, శానగొండ శరత్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కంకర తేలిన రోడ్డు.. ఇబ్బందుల్లో ప్రయాణీకులు



కంకర తేలిన వాసర్-వంగ్దాల్ రోడ్డు

**సిర్గాపూర్, జూన్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వాసర్ నుంచి వంగ్దాల్ వెళ్లే రోడ్డుపై కంకర తేలిపోవడంతో అటుగా ప్రయాణించే వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడంలేదు. వాసర్ నుంచి వంగ్దాల్‌వరకుగల 2 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర తేలపోయిన అధికారులు, కాని పాలకులు కాని పట్టించుకున్న పాపనపోలేదని ప్రజలు మండిపడుతు న్నారు. వంగ్దాల్ గ్రామ ప్రజలు నిత్యం తమ పనుల కొరకు వాసర్,కంగ్గి, సిర్గాపూర్‌కు వెళ్లి వస్తూ ఉంటారు. కంకర తేలిన 2 కిలో మీటర్ల రోడ్డును దాటేందుకు వాహన చోదకులు నిత్యం పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి కంకర తేలిన రోడ్డుకు మరమ్మతు పనులు చేయించాలని ఆయా గ్రామాల డిమాండ్ చేస్తున్నారు.

## నల్లవాగు ప్రాజెక్టుపై పెరిగిన పిచ్చి మొక్కలు

### -స్పందించని నీటిపారుదల శాఖ



నల్లవాగు ప్రాజెక్టు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలు

**సిర్గాపూర్, జూన్ 22, ప్రభాతవార్త:** మండలంలోని నల్లవాగు మధ్య తరహా ప్రాజెక్టు కట్టపై పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, చెట్లు పెరిగిపోవడంతో ప్రాజెక్టు సౌంధ్యరం నల్లబారిపోయింది. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జంగల్ కటింగ్ చర్యలు చేపడుతూ ఉంటారు. అయితే ఈ ఏడాది మాత్రం జంగల్ కటింగ్ పనులను ఆ శాఖ చేయించక పోవడంతో ప్రాజెక్టు కట్టపై పిచ్చి మొక్కలు పెరిగిపోవడతో ప్రాజెక్టు కళాహీనంగా మారందని చెప్పడం అతిశయోక్తి కాదు. నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి ప్రాజెక్టుపై మొలసిన పిచ్చి మొక్కలను, ముళ్ల పోదలను, చెట్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన సత్కారం

**సిద్దిపేట అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీశాఖ మంత్రిగా హైదారాబాద్‌లోని సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను టిపిసిసి చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్(ఎస్టీడి) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు.

## వర్షాల కోసం రైతుల పాదయాత్ర

**మనూర్, జూన్ 22, ప్రభాతవార్త:** పంటల సాగుకు వర్షాలు లేక అయోమయంలో ఉన్న అన్నదాతలు వరుణుడు కరుణించేలా చూడాలని 14 కిలో మీటర్లు నిండు కలశాలతో ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. మండల పరిధిలోని ఎల్‌గోయి, అతిమాల గ్రామాలకు చెందిన రైతులు నారాయణ ఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లిలో కొలువున్న భూ లక్ష్మమ్మ ఆలయానికి అన్నదాతలు నిండు కలశాలతో 14 కిలో మీటర్ల దూరంలోని ఆలయానికి భజనలుచేస్తూ, అమ్మవారినిస్మరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. మృగశిర కార్తెకు ముందు అకాల వర్సాలు కురిశాయని, మృగశిర కార్తె ముగిసాక అవసరమున్న సమయంలో వర్షాలు కురువకపోతుండంటో పంట సాగు ఎలా అని అన్నదాతలు అధైర్యపడుతున్నారు. ఆలయానికి చేరుకుని అమ్మవారికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని రైతులు పేర్కొన్నారు. వర్షాలు కరువవుతున్న తరుణంలో అమ్మవారి చెంతకు చేరుకుని పూజలు చేయడం ఇది 11వ మారు అని, పూజా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి సందర్భంలోనే వర్షాలు కురిశాయని రైతులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు విఠల్‌రావు పాటిల్, నరేష్, నరసింహారెడ్డి, శివాజీరావు, రాజేంద్రరావు, రాజు, నర్సింలు, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.



వర్షాల కోసం భూ లక్ష్మమ్మ ఆలయానికి పాదయాత్ర చేస్తున్న అన్నదాతలు

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

### కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు




మాట్లాడుతున్న నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కార్మిక వర్గానికి తీరని నష్టం కలిగించే నాలుగు లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా జూలై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఈదురి మల్లేష్ కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని కార్మికులశాఖ భవనంలో ఆదివారం కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు,నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. 2021లో బిజెపి ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను రూపొందించడంతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మిక వర్గానికి గొడ్డలిపెట్టుగా ఉన్న లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు చొప్పరి రవికుమార్, బెక్కంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హాజరు నమోదుకు పకడ్బందీ చర్యలు

**సంగారెడ్డి బ్యూరో జూన్ 22, ప్రభాతవార్త :** వివిధ రకాల పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులు జాబుదారీగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంటుంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము పలు కార్యాలయాలలో, విద్యాసంస్థల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేస్తుంది.ఇందులో భాగంగానే ప్రభుత్వము మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టేందుకు కసరత్తు మొదలుపెట్టింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 16 నుంచి మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు కార్యక్రమాన్ని అమలు చేయాల్సి ఉండగా యంత్ర పరికరాలను కొనుగోలో జాప్యం కారణంగా సకాలంలో అమలు కాలేకపోయింది. చేసేందుకు నిధులు లేక ఎంపీడీవోలు చేతులెత్తేశారు. ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని అంటున్నారు. ఒక్కొక్క యంత్రం కొనుగోలుకు సుమారు 20 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. జనరల్ ఫండ్ నుండి యంత్ర పరికరాలను కొనుగోలు చేయాలని ప్రభుత్వము సూచించినప్పటికి, మండల పరిషత్ లలో నిధుల కొరతతో యంత్రాలను ఏర్పాటు చేయడంలో ఆలస్యమవుతుంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి ప్రభుత్వము శ్రీకారం చుట్టింది. కొందరు ఉద్యోగులు సకాలంలో విధులకు రావడంలేదని ఆరోపణలు. ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వము కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు తో నైనా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు ఆశిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ అధికా రులు పరికరాలను కొనుగోలు చేసి, ఏర్పాటు చేయాడానికి కసరత్తు చేస్తున్నారు. మండల పరిషత్ అధికారులు మాత్రం సాధారణ నిధులు లేవని అంటున్నారు. గతంలో వేలిముద్దుల హాజరు విధానం సక్రమంగా అమలు కాలేదు. ఈ క్రమంలోనే ముఖ గుర్తింపు హాజ యంత్రాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

ఉద్యోగుల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ముఖ గుర్తింపు హాజరు యంత్రానికి జిపిఎస్ ను అనుసం ధానం చేస్తారు. హాజరు నమోదుకు సంబంధించి వివరాలను రాష్ట్ర కార్యాలయానికి ప్రతిరోజు పంపు తారు. ఉదయం కార్యాలయానికి రాగానే ముఖ గుర్తింపు యంత్రములో హాజరు నమోదు చేసుకో వాలి. తిరిగి కార్యాలయ సమయం అయిపోయిన తర్వాత వెళ్లే ముందు హాజరు నమోదు చేసుకో వాల్సి ఉంటుంది. ఈ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయకపోతే ఉన్నత అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ విధానం అమలు అయితే సమయానికి కార్యాలయాలకు హాజరు కాక తప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నాయి. ఈ పథకాల అమల్లో క్షేత్రస్థాయిలో మండల పరి షత్, జిల్లా పరిషత్ అధికారులు ప్రధాన భూమిక వహిస్తున్నారు.

మండల పరిషత్, జిల్లా పరిషత్తు కార్యాలయాల పరిధిలో పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, ఉపాధి హామీ, ఎంపీడీవోలు, ఎంపీఓలు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపరిండెంట్లు, సీని యర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు, వాచ్మెన్లు ఉంటారు. వీరందరూ సమయపాలన పాటించేందుకుగాను ఈ విధానము తోడ్పడుతుంది. సంగారెడ్డి జిల్లాలో 26 మండల పరిషత్తు లు ఉన్నాయి.ఈ విషయమై సంగారెడ్డి జెడ్పి సీఈవో జానకి రెడ్డి మాట్లాడుతూ ముఖ హాజరు యంత్రాల కొనుగోలు ప్రక్రియ సాగుతుందని,, వచ్చేనెల 1నుంచి కొత్త విధానం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# రైతుల చూపు.. ఆకాశం వైపు..

### మొఖం చాటేసిన వరణుడు.. ఆందోళనలో అన్నదాతలు

**టేక్మాల్,జూన్ 22 ప్రభాతవార్త:**

వర్షకాలం ముందు మురిపించి..వాతవారణం.. భవిష్యత్తుపై మరిన్ని ఆశలు రేకిత్తించింది..రైతులు ముందస్తు వర్షలు కురువడంతో సాగుకు సిద్ధమయ్యారు. భూములను చదును చేసి దుక్కులు దున్ని విత్తులు వేశారు. ముందు మురిపించిన వర్షం..ఆపై మిన్నకుండి పోయింది.. దీంతో పంట చేలో మొలకలకు బదులుగా రైతుల గుండెల్లో కరువు రక్కసి కాటేస్తుందన్న భయం పరుగెడుతుంది..పంటల సాగుల కోసం అప్పులు తెచ్చి మొక్కలకు ప్రాణం పోశారు.ఆ మొక్కల ప్రాణం వర్ష చినుకులతో చిగురించాలని ఆశగా వానదేవుడా..కరుణించరా అంటూ గ్రామాల్లో గ్రామా దేవుళ్ళలకు ప్రత్యేక పూజలు చేస్తూ ఆకాశం వైపు దినంగా చూస్తున్నారు.

రుతుపవనాలు లేక, వరుణదేవుడు కరుణించక వానాకాలం (ఖరీఫ్) పంటల సాగు ప్రశ్నార్థకంగా మారుతోంది. రోహిణి కార్తె ప్రారంభంలో 15 రోజుల క్రితం ఒకటి రెండు వర్షాలు రుతు పవనాల ప్రభావంతో పలకరించినప్పటికీ తర్వాత వర్షాలు కురిసిన పరిస్థితి లేకపోవడంతో రైతులు విత్తనాలు వేయలేక పోయారు. నీటి వనరులు, బోరుబావులు, బావుల కింద వరి నార్లు పోసుకున్నప్పటికీ మెట్ట పంటలు వేసేందుకు అనుకూలత లేక పోవడంతో రైతన్నల ఆశలు ఆవిరవుతున్నాయి. రైతులు ఆకాశం వైపు చూస్తూ వరుణదేవా కరుణించవా అంటూ వేడుకుంటున్నారు. పంటల సాగు పరిస్తితి ఏమిటనే ఆవేదన రైతుల్లో కనిపిస్తుండడం గమనార్హం. కోటి ఆశలతో వ్యవసాయానికి శ్రీకారం చుట్టిన రైతన్నకు ఆశించిన స్థాయిలో వర్షలు కురువక పోవడంతో ఆందోళన చెందుతున్నాడు. సరైన సమయంలో వర్షాలు పడక పోవడంతో ఆందోళనను చెందుతున్నారు. బోరుబావులను ఆశ్రీహిస్తు వరి పంటను సాగు చేసుకుంటున్నారు. ఆ బోర్లు సైతం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో లేక గ్యాప్‌గా నీళ్ల వస్తున్నాయి. వర్షాలు రాక పోవడంతో బోర్లలలో నీళ్ల లేక పంటలు ఎండి పోతున్నాయి. దీంతో అన్నదాత కుంగి పోతున్నాడు. వానమ్మ వానమ్మ ఒక్క సారైన వచ్చి పోయో వానమ్మ అంటూ కంట పడిన దేవుళ్ళను మొక్కుతున్నారు. రైతుల మొరను విని వాన దేవుడు కరుణించాలని..వర్షాలు సమృద్ధిగా కురువాలని ఆశిద్దాం.. అన్నదాతను ఆశీర్వదిద్దాం..



వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న రైతన్న

## రైతులు ఆందోళన చెందొద్దు

### ఇంచార్జ్ ఏడీఏ రాంప్రసాద్‌రావు

జిల్లాలో వర్షాలు కురిసి భూమిలో వేడి పూర్తిగా తగ్గిన తర్వాత వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు రైతులు విత్తనాలు నాటుకోవాలని పెద్దశంకరంపేట ఇంచార్జ్ ఏడీఏ రాంప్రసాద్‌రావు తెలిపారు. సరైన వర్షాలు లేక జిల్లాలో ఖరీఫ్ సాగు ఇబ్బందికరంగా మారిందన్నారు. నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని, ఖచ్చితంగా రశీదులు పొందాలని సూచించారు. నకిలీ విత్తనాల సమాచారాన్ని స్థానిక వ్యవసాయశాఖ అధికారులకు కాని, స్థానిక పోలీసులకు కాని ఇచ్చి వాటిని అరికట్టేందుకు సహకరించాలన్నారు. సరైన వర్షాలు కురిసి పదునులో విత్తనాలు నాటడం వల్ల అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని, వ్యవసాయ శాఖ సూచనలు రైతులు పాటించాలని పేర్కొన్నారు.

# 28న తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం

**సైఫాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కారులు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఈ నెల 28న బాగ్‌లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలంగాణ ఉద్యమకారుల జెఎసి ప్రకటించింది. ఈమేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జెఎసి నాయకులు చంద్రన్న ప్రసాద్, కుమారస్వామి, కుసుమ సిద్దారెడ్డి, బైరాగి మోహన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులకు మొండి చెయ్యి చూపించిందని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారుల డిమాండ్లను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించి, అధికారంలోకి 19 నెలలు కావస్తున్నా ఒక డిమాండ్‌ను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఉద్యమకారుల డిమాండ్లపై పలు మార్లు సిఎంకు, రాష్ట్ర మంత్రులకు విజ్ఞప్తి చేశామని, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టిన పేడచెవిన పెట్టిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డులను జారీ చేయాలని, ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, మలి దశ ఉద్యమంలో గత ప్రభుత్వం కొంతమందికి మాత్రమే సహాయం చేసిందని, మిగిలిన వారికి చేయలేదని, వారి కుటుంబాలకు 10 లక్షలు నగదు, ప్రభుత్వ ఉద్యోగం, తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు ఉద్యోగం కల్పించాలని, అమరవీరుల స్మృతివనంను 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు పెన్షన్ మంజూరు చేయాలని, బీమా సౌకర్యం కల్పి ంచాలని, అలాగే ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ప్రసాద్

# పేదలను ఆదుకోవడమే సిఎం రేవంతరెడ్డి ధ్యేయం

**సిద్దిపేట అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త :** పేదలను ఆదుకోవడమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు రైతు భరోసా(పంట పెట్టుబడి సహాయం) అందించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎం,డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం పట్టణంలోని 43 వార్డులకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గవానికి 3500 ఇండ్లు మంజూరు చేసినందులకు సిఎం రేవంత్‌రెడ్డికి,జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదోడి సొంతిటి కల నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. రాష్ట్ర సర్కారు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు.

సమావేశంలో పార్టీ నాయకులు సాకి అనంద్, రియాజ్, మహేందర్, మీసం మహేందర్ యాదవ్,లక్ష్మీ, పూజల గోపికృష్ణ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

### రైతు భరోసా నిధులు విడుదలతో

## రైతుల వ్యవసాయ పెట్టుబడులకు ఊరట

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త :** వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాల కు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటు న్నారు. సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని ఈనెల 16 నుండి రైతుల ఖాతాల్లో జమ చేయడం మొదలు పెట్టింది. ఎకరానికి సంవత్సరంకు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించారు.సంగారెడ్డి జిల్లాలో జూన్ 21 వ తేదీ నాటికీ సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 3.28 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ 355.80 కోట్లు జమ అయ్యాయని, శనివారం ఒకే రోజులో జిల్లాలోని 15,769 మంది రైతుల ఖాతాలలో రూ.57.37 కోట్ల రూపాయల నిధులు జమ చేసినట్లు సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. అధికారులు, బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని . ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు పెట్టుబడి డబ్బులు సకాలంలో అందడంతో రైతులు నాణ్యమైన విత్తనాల కొనుగోలు తో పాటు ముందస్తుగా పంట సాగుకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఎరువులు విత్తనాల కొనుగోలు సమయంలో వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు పొందిన ఎరువుల డీలర్లు విత్తనాల డీలర్ల వద్ద ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయాలని అందుకు సంబంధించిన రసీదులను జాగ్రత్తగా పరుచుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జిల్లాలోని రైతులకు సూచించారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా వేల్పుల శ్రీనివాస్

**కోహెడ, జూన్ 22, ప్రభాతవార్త :** సీపీఐ మండల కార్యదర్శిగా మండల పరిధిలోని పెద్ద సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల మహాసభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, జిల్లాకార్యదర్శి మంద పవన్ ఆధ్వర్యంలో వేల్పుల శ్రీనివాస్‌ను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వివిధ సమస్యలతో పాటు కార్మిక,కర్షక సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన నాయకులు వెంకటరెడ్డి, మంద పవన్, శంకర్, కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు మేలు ఉచిత వైద్య శిబిరాలు

**కోహెడ, జూన్ 22, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలుచేస్తాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గవ్వ కమలమ్మ చాటిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు, కెల్విన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించి ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్‌లో హుస్నాబాద్ నియోజకవర్గంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు పేదల కోసం నిర్వహిస్తామన్నారు. శిబిరంలో గుండె సంబంధిత, ఎముకలు, కీళ్లు, జనరల్ జర్జన్, దంత వైద్య నిపుణులు పాల్గొని వైద్య చికిత్సలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు గవ్వ కిషన్‌రెడ్డి, వైద్యులు, నాయకులు, శ్రీనివాస్‌గౌడ్, వీరస్వామి, లక్ష్మారెడ్డి, బాలకిషన్, భాస్కర్, కుమారస్వామి, ఎం.డి.ఓవైస్, శంకర్, సైఫోద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, ఐలయ్య, రాజు, సుజిత్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానం మహాదానం

**గజ్వేల్ టౌన్, జూన్ 22 (ప్రభాతవార్త):** నేత్ర దానం మహాదానం అని ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య నాయకుడు కాసం శ్రీనివాస్ మాతృమూర్తి కాసం వీరమణి అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న అయిత సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాసం వీరమణి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అనుమతితో కంటి వైద్యుల నేతృత్వంలో నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన వారి నేత్రాలతో మరొకరికి చూపు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. పుట్టినవారికి మరణం తప్పదని, నేత్రదానం, అవయవ దానంపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ, కొత్త శ్యాంసుందర్, ఆర్యవైశ్య నాయకులు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేసిన చేతన్‌కుమార్‌కు గౌరవ వందనం

**గజ్వేల్ టౌన్, జూన్ 22 (ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన చిత్ర కళాకారుడు, శిల్పకళాకారుడు, కాశమైన బిక్షపతి కుమారుడు కాశమైన చేతన్ కుమార్(23) రెండు రోజుల క్రితం ఫోటోగ్రఫి పని ముగించుకొని గజ్వేల్‌కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బ్రెయిన్ డెడ్ కావడంతో అతని అవయవాలను వేరొకరికి పునర్జీవం కావాలని కోరడంతో అతని కుటుంబసభ్యులు పుట్టెడు దుఖంలో కూడ అవయవ దానం చేయగా ఆసుపత్రి ఆవరణలో చేతన్‌కుమార్ పార్థివ దేహానికి గౌరవ వందనం చేశారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మణ్ రాజమౌళి, మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, నాయకులు కొట్టాల యాదగిరి, గుంటుకు శ్రీనివాస్, చందు, ఖరీం, రమేష్ చేతన్‌కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

### పోలీస్ స్టేషన్ వద్ద ముదిరాజ్ సంఘ సభ్యులు నిరసన

**రామాయంపేట, జూన్ 22, ప్రభాతవార్త :** రామాయంపేటలోని ముదిరాజ్ సంఘంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం రామాయంపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా చేపల సంఘం నుండి ముదిరాజ్ సంఘానికి రావాల్సిన వాటాలో కొందరు పెద్ద మొత్తంలో డబ్బులు కాజేశారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు దేవుని రవి, చిలుక గంగాధర్, రెడ్డమైన నరేష్ మాట్లాడుతూ, రెండు నుండి మూడు సంవత్సరాలలో సంఘానికి రావాల్సిన సుమారు రూ.20 నుండి 30 లక్షల రూపాయలను సంఘం సభ్యులైన కొంతమంది వ్యక్తులు కాజేశారని ఆరోపించారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వారు తెలిపారు. సంఘంలో నుండి డబ్బు కాజేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అంతేకాకుండా, ఒకే సంఘంలో ఉన్నప్పటికీ, మూడు చెరువులలోని చేపల ఆదాయంలో ఒక చెరువు ఆదాయం ముదిరాజ్ సంఘానికి చెందే విధంగా పెద్దమ్మ గుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 800 మంది సభ్యులున్న ముదిరాజ్ సంఘంలో, సొసైటీలో పేర్లు ఉన్న కారణంగా కేవలం 60 నుండి 70 మందికి మాత్రమే రామాయంపేటలోని మూడు చెరువుల చేపలపై హక్కులు లభిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమ్మ జాతర నిర్వహణకు సుమారు రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఈ ఖర్చు నిరుపేదల నుండి కూడా వాటాగా వసూలు చేయాల్సి వస్తుందని వారు వివరించారు. కావున, 800 మంది సభ్యులందరికీ వాటా లభించేలా మల్లే చెరువులోని చేపలను పెద్దమ్మ గుడికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ముదిరాజ్ సంఘం సభ్యులు హెచ్చరించారు.



పోలీస్‌స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు



## దేశంలో సుపరిపాలన బిజెపితోనే సాధ్యం : విజయ

**మెహదీపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :** దేశంలో సుపరిపాలన అందిస్తున్న ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.ఆదివారం బిజెపి కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్డీఏ 11 సంవత్సరాల వికసిత్ భారత్ స్వీట్ కార్నర్ సమావేశాన్ని కేసరి హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకుల విజయ, బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ లు హాజరై మాట్లాడారు.. దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో డిజ్వర్, ఇంద్రసేనారెడ్డి, పూర్ణ చందర్ రావు, వినయ్‌సింగ్, కట్ట నర్సింగరావు, లక్ష్మీనారాయణ, హీరాసింగ్, గంజి రఘునాథ్, జొన్న కంటి మధుసూదన్, రాజేందర్ మహిళా నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మసీద్ స్థలం క్రమబద్దీకరణకు చర్యలు : ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం మైనార్టీ ప్రతినిధులు

**కంటోన్మెంట్, జూన్ 22 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 8వవార్డు బొల్లారం రీసాల బజార్ మజీద్ ప్రార్థన స్థలాన్ని క్రమబద్దీకరణ చేయాలని కోరుతూ ముస్లిం మైనార్టీ సంఘం ప్రతినిధులు ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేశారు. మసీద్ స్థలంలో 90 యేండ్ల నుంచి లీజ్ రూపంలో కొనసాగుతుందని, సంవత్సరానికి రూ.3.3 లక్షలు అద్దె చెల్లించాలని కంటోన్మెంట్ బోర్డు ఒత్తిడి తెస్తుందని ఆయన దృష్టికి తెచ్చారు. మజీద్ ప్రార్థన మందిర స్థలాన్ని అతి తక్కువ ఫీజుతో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

## అంబేద్కర్‌నగర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నర్సింగ్‌రావ్



ప్రమాణ స్వీకారంచేస్తున్న యువజన సంఘం ప్రతినిధులు

**కంటోన్మెంట్, జూన్ 22 ప్రభాతవార్త:** అంబేద్కర్ ఎస్సీ యువజన సంఘం యువకులు రాజకీయ పార్టీలకు అతీతంగా బస్తీ అభివృద్ధి కోసం పాటుపడాలని మోండా డివిజన్‌కు చెందిన చిర్రబోయిన సంతోష్ యాదవ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం, రైల్ నిలయం అంబేద్కర్ నగర్ ఎస్సీయువజన సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి ఆయన శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షులుగా పానుగంటి నర్సింగ్ రావ్ ఉపాధ్యక్షులుగా కె.బాబు, కంసాని బాబు,ప్రధాన కార్యదర్శిగా డి. ఆశీర్వాదం, సంయుక్త కార్యదర్శిలుగా రాపర్తి శివకుమార్, మన్నె రవికుమార్, కోశాధికారులుగా మోతె ప్రశాంత్, గురపు అశోక్, స్పోర్ట్స్ కార్యదర్శిగా ఎం.శ్రీకాంత్ ఎన్నికైనట్లుగా ఛీఫ్ అడ్వైజర్ ఇప్పల రాములు, సలహాదారులు గొట్టె రమేశ్, రాము, రత్నకుమార్‌లు తెలిపారు.

## శ్రీపైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ కార్యవర్గం



శ్రీపైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ నూతన కార్యవర్గం

**చార్మినార్, జూన్ 22 ప్రభాతవార్త :**దూద్‌బౌలి శ్రీపైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయం కమిటి చైర్మన్‌గా దోరేటి ఆనంద్‌గుప్తా, ప్రధాన కార్యదర్శిగా నర్సింహరావుముదిరాజ్, అధ్యక్షులుగా వెంకటాచలంముదిరాజ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస చారి,సుధాకర్ గుప్తా,కొక్కుల సత్యం,ఆర్గనైజేషన్ సెక్రటరీగా ప్రమోద్ కుమార్,కార్యదర్శులుగా టి.శ్రీధర్ గౌడ్, ఏ.మనీష్ గౌడ్, కోశాధికారిగా బుస సంతోష్‌గప్తా, ముఖ్య సలహాదారులుగా బాల కిషన్ ముదిరాజ్,పరకాల యాదగిరి,కల్పకూరి శ్రవణ్ కుమార్,ఆహ్వాన కమిటి చైర్మన్లుగా పులిపాటి రాజేష్ కుమార్,అక్కుల అజయ్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా కమిటి నూతన చైర్మన్ దోరేటి ఆనంద్ గుప్తా మాట్లాడుతూ శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని తెలిపారు.జూలై 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు దేవాలయంలో పూజ కార్యక్రమాలు జరగనున్నాయని ఆయన తెలియజేశారు.

### వీరశైవ లింగాయత్

## లింగ బలిజ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

### -టిపిసిసి ఉపాధ్యక్షుడు పట్లోల సంగమేశ్వర్

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:

రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోల సంగమేశ్వర్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా పట్లోల్ల సంగమేశ్వర నియమితులైన సందర్భంగా ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్ , కోశాధికారి రాచప్ప, కమిటీ సభ్యుడు శెట్టి శివ, గ్రేటర్ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్, ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు అశ్విని, శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను ఇబ్బందులకు గురిచేయొద్దు

### మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ



బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే తలసాని, బిఆర్ఎస్ శ్రేణులు

**సంజీవరెడ్డినగర్, జూన్ 22 ప్రభాతవార్త:** కొత్త సంప్రదాయాలకు తెరతీసి భక్తులకు ఇబ్బందులకు గురిచేయవద్దని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.ఆదివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో కళ్యాణం సందర్భంగా అమ్మవారికి సమర్పించనున్న పోచంపల్లి పట్టువస్త్రాలను పద్మాశాలి సంఘం జయరాజ్ ఆధ్వర్యంలో మగ్గంపై తయారు చేసే పనులను ప్రారంభించారు. వస్త్రాల తయారీకి ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ముందుకు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై 1వ తేదీన జరగనున్న ఎల్లమ్మ అమ్మవారికళ్యాణం ఏర్పాట్లపై దేవాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణంలో పాల్గొనే భక్తులకు ఇచ్చే టికెట్లను తగ్గిస్తున్నారని, దాతలకు ఇచ్చే పాస్‌లను తగ్గిస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులను విషయంపై ప్రశ్నించారు. కొత్త విధానా వల్ల భక్తుల మనోభావాలు తినే అవకాశం ఉందన్నారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి కోటీ రూపాయల విరాళం అందజేయడంపట్ల ముఖేశ్ అంబానీకి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బల్కంపేట ఎల్లమ్మకు జూలై 2వ తేదీన పాత బస్తీకి చెందిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్వర్యంలో బంగారు బోనం సమర్పిస్తారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సుమారు 500 మంది వివిధ దేవాలయాలకు చెందిన కమిటీ ప్రతినిధులు అమ్మవారికి బోనం సమర్పించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఈఓ మహేందర్‌గౌడ్, సూపరింటెండెంట్ హైమావతి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావ్, సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, నామన సంతోష్ కుమార్ కూతురు నర్సింహ్మా, కట్ట బలరామ్, శ్రీనివాస్‌గౌడ్, వనం శ్రీనివాస్, రాజేశ్‌ముదిరాజ్, జయరాజ్ పాల్గొన్నారు.



ఓయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్‌ను సత్కరిస్తున్న రామమోహన్‌రావు

## త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్

### ఒయు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్

**సైఫాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, త్వరలో ఇది ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ మోలుగారం కుమార్ చెప్పారు. భారతదేశ జనాభాలో 40 శాతం మంది యువత సాంకేతిక నైపుణ్యంతో యువ ఇంజనీర్లు ఈ వృద్ధిలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వాసవీ ఇంజనీరంగ్ కాలేజీ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమీప భవిష్యత్తులో దేశంలోనే చాలా ఉద్యోగాలు ఏర్పడతాయని అమెరికా, యుకే తదితర దేశాలలో ఉద్యోగాల కోసం వెత్కుకునే అవసరం లేదని, భారతదేశం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాయని చెప్పారు. మనదేశ ప్రగతి-పురోగతికి యువత పాత్ర చాలా ముఖ్యమైనదని కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యువ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి విజయానికి విద్యార్థులు, తల్లిదండ్రులే కారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు పెండేకంటి రామమోహనరావు, కోశాధికారి వివిఎం పార్థసారథి, సంయుక్త కార్యదర్శి ఎం.ఆనంద్‌కమార్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వి.రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి వైస్-ఛాన్సలర్ కుమార్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. అనంతరం కుమార్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

## మున్నూరుకాపులు సంఘటితంగా ముందుకుసాగాలి

### మున్నూరు కాపు సంఘం తెలంగా అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్

**హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త:** మున్నూరుకాపులందరూ ఒకే కులం, ఒకే సంఘంగా సంఘటితంగా ముందుకు సాగాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక, నియామకపత్రాలను పంపిణీ కార్యక్రమం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగింది. 33 జిల్లాల కార్యవర్గం తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ దేవయ్య పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మున్నూరుకాపు కుల అభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేశానన్నారు. రాష్ట్రంలో సుమారు 40లక్షలకు పైగా జనాభా కలిగిన మున్నూరుకాపులు ఉన్నారని, కాని సమగ్ర కులగణనలో మున్నూరుకాపులను ఐదో స్థానంలో పడేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నూరుకాపుల ఆత్మగౌరవ భవనం కోసం రూ.500 కోట్ల విలువైన భూమిని అప్పగించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని కొందరు ట్రస్ట్ పేరు చెప్పుకొని తమ ఆదీనంలో పెట్టుకున్నారన్నారు. అక్కడ బహుళాంస్థుల భవనం నిర్మించి పేద విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ నిర్మాణంతో పాటు ఆస్పత్రి ఏర్పాటు చేయాలన్నది తన సంకల్పమన్నారు. కాని రాష్ట్ర అపెక్స్ కమిటీ తనకు సహకరించలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేబినేట్లో మంత్రి పదవీ ఇవ్వకపోగా, మున్నూరుకాపుల సంక్షేమానికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. మున్నూరుకాపులు సంఘటితంగా ప్రభుత్వంతో కొట్లాడి హక్కులు సాదించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 33 జిల్లాల కార్యవర్గం తనను మరో సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్నికలకు ముందే మున్నూరుకాపు రాష్ట్ర కౌన్సిల్ ను ఏర్పాటు చేసి ప్రతి పార్టీ నుంచి ఒకరిని సభ్యుడిని నియమిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన బాదినేని రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జేవీఆర్, గ్రేటర్ హైదరాబాద్ నగర అధ్యక్షునిగా ఆర్వీ మహేందర్ కుమార్ తో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేశారు.



అభివాదం చేస్తున్న కొండా దేవయ్య, రాజేందర్, జెవిఆర్ తదితరులు

## గోపాల్‌రెడ్డిని అభినందించిన సినీనటుడు సుమన్

**ఎల్.బి.నగర్ జూన్ 22 ప్రభాతవార్త:** విక్టరీ షాటోకన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్‌ఘాట్ దేవాలయం కమిటీ సభ్యుడిగా నియామకమైన విక్టరీ శోకన్ పాటర్న్ కుకునూరి గోపాల్‌రెడ్డిని సన్మానించారు.దేవాలయం కమిటీ డైరెక్టర్‌గా రెండోసారి ఎన్నికైన సందర్భంగా విక్టరీ షాటోకన్ కరాటే అసోసియేషన్ దో ఇండియా సభ్యులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా విక్టరీ శోటోఖాన్ చీఫ్ పాటర్న్, సినీహీరో సుమన్ ఫోన్ చేసి గోపాల్‌రెడ్డిని అభినందించారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు కరాటే మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ మంచి మనస్తత్వంతో విద్యార్థుల భవిష్యత్తును గోపాల్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ సదాశివ, వైస్‌చైర్మన్ అశోక్, బాబురావు, ప్రసాద్‌గౌడ్, చైతన్య, పాల్గొన్నారు.

## పిల్లల్లో ఆధ్యాత్మిక విలువలు పెంచడం అవసరం

**చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** చిన్ననాటి నుండే పిల్లల్లో ఆధ్యాత్మిక విలువలు పెంచడంలో తల్లితండ్రుల పాత్ర ఎంతో ఉందని చిన్మయ మిషన్ రెసిడెంట్ ఇంచార్జి స్వామి సర్వేపానంద అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో న్యూఎరా జూనియర్‌కళాశాల, సెయింట్ ఆడమ్స్ స్కూల్ అధినేత డాక్టర్ శ్రీభాష్యం శ్రవణ్‌కుమార్ నేతృత్వంలో పేరెంట్స్ ఓరియెంటేషన్ అంశంపై జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా పిల్లలలో భవిష్యత్తు ఉజ్వలంగా ముందుకు సాగే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యతోపాటు సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలు, మహనీయుల గురించి వివరించడం ద్వారా నడవడికతో గొప్ప మార్పులు వస్తాయని అన్నారు. న్యూఎరా జూనియర్ కళాశాల, సెయింట్ ఆడమ్స్ స్కూల్ యాజ మాన్యం ఆ దిశలో ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు డాక్టర్ శ్రీభాష్యం శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ తలితండ్రులతో ఈ విధంగా సమావేశాలను నిర్వహించడం ద్వారా వారి పిల్లల పట్ల మరింత శ్రద్ధ తీసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

## నవంబరులో శ్రీసత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

**హైదరాబాద్ జూన్ 22 ప్రభాతవార్త:** పుట్టపర్తి ప్రశాంతి నిలయం కేంద్రముగా ఈ సంవత్సరం నవంబరు నెలలో జరిగే భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకల నిర్వహణకు సంబంధించి సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత సమావేశం శివంలో రెండు రోజుల పాటు జరిగింది. "అంతయూ భారత దేశంలో వివిధ విశిష్ట సేవా కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష ముఖ్యముగా నిర్వహించు భగవానుని శతజయంతి వేడుకలకు దేశ, విదేశముల నుంచి రాబోవు భక్తులకు ఏర్పాట్లు, వివిధ సేవా ప్రణాళికలు, వాటి కార్యాచరణపై సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమీష్ పాండ్య, శ్రీ సత్యసాయి ట్రస్ట్ కన్వీనర్ హెచ్.జె.దొర నేతృత్వంలో జాతీయ సమన్వయకర్తలు, ఆరు జోన్ల అధ్యక్షులు, అన్ని రాష్ట్రముల అధ్యక్షులు పాల్గొన్నారు. నవంబరులో ప్రశాంతి నిలయంలో నిర్వహించు బాబావారి 100వ జన్మదినోత్సవ వేడుకలకు 15 లక్షల మందికి భక్తులు హాజరవుతారని అంచనా. అందుకు తగిన అదనపు తాత్కాలిక వసతి, భోజన, మంచినీటి సదుపాయములతో పాటు వివిధ ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి నిలయంలో అంతర్జాతీయ మ్యూజికల్ సింఫనీతో బాటు అనేక భక్తి, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. లక్షలాదిమంది భక్తులందరికీ భోజన ప్రసాదములు అందించుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. గత సంవత్సరం నుండి భారతదేశ వ్యాప్తంగా అనేక ఆధ్యాత్మిక, విద్యా, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఐదు సత్యసాయి ప్రేమ రథముల ద్వారా భారత దేశమంతటా బాబా వారి బోధలు, వివిధ సేవల గురించి తెలియజేయడం.విలువలతో కూడిన పరుగు కార్యక్రమం ద్వారా యువతలో మానవతా విలువలపై అవగాహనత కల్పించడం, సత్యసాయి నేషనల్ యూనిటీ క్రికెట్ కప్ ద్వారా యువతలో జాతీయ సమైక్యత భావన పెంపొందించడం. షార్ట్ ఫిల్మ్ ద్వారా చిన్నారుల్లో అంతర్గతంగా ఉన్న మానవతా విలువులను జాగృతం చేయడం లాంటివి వాటిలో కొన్ని "అందరినీ ప్రేమించండి అందరినీ సేవించండి", నిత్యం సహాయం చేయండి ఎవ్వరినీ బాధించకండి అన్న భగవాన్ బాబావారి బోధ అంతర్లీనంగా, వ్యక్తిగత పరివర్తన ధ్యేయంగా సత్యసాయి కార్యక్రమాలు నిర్వహింపబడడం విశేషం. ఈ సమావేశాలలో జాతీయ సమన్వయకర్త ఎస్. కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. వెంకట్రావు, ట్రస్ట్ సభ్యుడు ఎం.వి.ఆర్.శేషసాయి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు నిమీష్ పాండ్య, హెచ్.జె.దొర

# సమాచార హక్కు చట్టం అమలుపై పారదర్శకత లేదు

**సైఫాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.చంటిముదిరాజ్ కోరారు. సమాచార హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి వచ్చిన ఆర్టిఐ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచారం కోసం కార్యాలయాలకు ప్రజలు వెళితే అధికారుల నుంచి సహకారం లభించడం లేదని, అధికారుల్లో జవాబు దారితనం కొరవడిందని ఆరోపించారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లోగా ఆ వ్యక్తి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉంటుందని, నిర్ణిత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పిలేట్ చేసుకోవచ్చునని, అప్పటికి రాకపోతే సమాచార చట్టం చీఫ్ కమిషనర్‌కు అప్పిల్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఆ కమిషన్ తగిన చర్యలు తీసుకుంటారన్నారు. సమాచార హక్కు చట్టంపై కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు విస్తృ తంగా ప్రతి ఏడాది ప్రచారం నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చింతల రాఘవేంద్ర ముదిరాజ్, నాయకులు దీలీప్‌రావు, గోపినాథ్,చింతల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న 33 జిల్లాల సభ్యులు



## జూలై 11 నుంచి లాల్‌దర్వాజ శ్రీమహాంకాళి బోనాలు

**సైపాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** పాతబస్తీ లాల్ దర్వాజ శ్రీమహాంకాళి బోనాలు జాతర ఉత్సవాలు జులై 11 నుంచి ప్రారంభమవుతాయని దేవస్థా నం ప్రతినిధులు తెలిపారు. 13వ తేదీన షాలిబండ కాశీవిశ్వనాథస్వామి దేవాలయం నుంచి అమ్మవారి ఘటం ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్టిస్తామని చెప్పారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవాలయం చైర్మన్ బి.మారుతియాదవ్, కన్వీనర్ జి.అరవింద్‌గౌడ్ మాట్లాడుతూ 20వ తేదీన అమ్మవారికి బోనాలు సమ ర్పణ, రాత్రికి ప్రపంచ శాంతిని కోరుతూ శాంతి కళ్యాణం, 21న పోతరాజు లకు స్వాగతం,రంగం, అమ్మవారికి బ్రహ్మాండమైన ఊరేగింపు కొనసాగుతుం ద న్నారు. ఈ బోనాలు కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పల్గొంటారి వారన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఈ నెల 30, జులై 1, 2 తేదీలలో బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, జూన్ 22 ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. 6వ వార్డు సీతారామ్‌పూర్‌లో శివపంచాయతన హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన దశ శివలింగాల ప్రష్టాపన వేడుకలకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు శంకరయ్యాగౌడ్, ఈశ్వర్,స్వరూప, సాయిబాబా యాదవ్, విజయ్ పాల్గొన్నారు.

## బిజెపి సంకల్ప యాత్రకు తరలివెళ్లిన కొంతం దీపిక

**అడ్డగుట్ట,జూన్ 22 భాతవార్త:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం మడ్‌పోర్ట్ ఇంపిరియల్ గార్డెన్‌లో నిర్వహించిన సంకల్ప యాత్రకు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో వందలాది మంది బిజెపి కార్యకర్తలు తరలివెళ్ళారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో అందజేత

**మెహదీపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత రంగాలలో రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ మందగిరి స్వామి యాదవ్ అన్నారు. విద్యార్థులు మార్కులను ప్రామాణికంగా తీసుకోకుండా సబ్జెక్టుపై పట్టు సాధించినప్పుడే ఉన్నత రంగాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులు సురేందర్ సింగ్ ఆధ్వర్యంలో లక్ష్య పురస్కార్ కార్యక్రమాన్ని కాచిభవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 2023 24, 2024 25 సంవత్సరంలో టెన్త్ లో 17, ఇంటర్ లో 13, డిగ్రీ 15, క్రీడలలో 1 ఉత్తమ మార్కులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెమెంటోను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మందగిరి స్వామియాదవ్, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బుగిడి అను కుమార్, తెలంగాణ కాచి సంఘం అధ్యక్షులు బల్వీర్ సింగ్, కాచిగూడ అధ్యక్షులు పన్నాలాల్ సింగ్, సికింద్రాబాద్ అధ్యక్షులు రవి సింగ్ లు హాజరై విద్యార్థిని, విద్యార్థులకు నగదును, మెమొంటోను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుందన్ లాల్‌సింగ్, సినోద్‌సింగ్, అజయ్ సింగ్, తిలక్‌సింగ్, హరీష్ శ్యామ్‌సింగ్, చతుర్వేదిసింగ్, సుభాష్‌సింగ్, నితీష్‌సింగ్, శోభన్‌సింగ్, రాజేష్‌సింగ్, రఘువీర్‌సింగ్, ప్రీతంసింగ్, మహేందర్‌సింగ్, వీరేందర్‌సింగ్, సతీష్‌సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి: డిఎస్ఎస్

**సికింద్రాబాద్, జూన్ 22 ప్రభాతవార్త :** రాజీవ్ వికాసం ఆలస్యం కావడం వల్ల యువత అసంతృప్తికి లోనవుతున్నారని దళిత సంఘర్షణ సమితి (డీఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరుడు కృష్ణ తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రితంను, అలాగే ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌లను కలిసి యువత దేశానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం తరపున అధికారులు కృషి చేయాలని కోరుతూ వారికి వితని పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన యువకులు కూడా ఉద్యోగాలు, ఉపాధి అకాశాలు లేక వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. వారికి సరైన మార్గాన్ని చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజేషన్ సెక్రటరీ దాడిగా సందీప్ రాజ్, ఎన్ఎస్‌యూఐ ముజ్జిల, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యశ్రీకి కాపు సంఘం నగదు పురస్కారం

**సికింద్రాబాద్, జూన్ 22 ప్రభాతవార్త :** ప్రతిభావంతులైన కాపు విద్యార్థులను గౌరవించేందుకు సికింద్రాబాద్ కాపు సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు పురస్కారాలను అందజేశారు. సీతాఫల్‌మండి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండికి చెందిన విద్యార్థిని గాజుల చైతన్యశ్రీకి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 454 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంఘం నగదు పురస్కారం అందజేసి సత్కరించింది. విద్యార్థులను ప్రోత్సహించడం అతవాయితీగా వస్తోందని, విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల ఇతర విద్యార్థులు ఉత్సాహంగా చదువుతారనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, సంగీత, ఉదయ్ తేజలు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీకిషన్‌మాదిగ

**కంటోన్మెంట్,జూన్ 22 ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి సత్కరించారు.

## మార్కెట్ మెంబర్లకు గౌరవ వేతనం చెల్లించాలి : అనంద్‌బాబు

**కంటోన్మెంట్, జూన్ 22 ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్, సభ్యులకు గౌరవ వేతనం చెల్లించాలని కోరుతూ బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవుడులు ప్రభుత్వ సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 162 మార్కెట్ యార్డులు ఉన్నాయని, ఆయా మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న చైర్మన్‌లకు మాత్రమే గౌరవ వేతం ఇస్తుందన్నారు. అదే విధంగా వైస్ చైర్మన్లకు, మెంబర్లకు కూడా గౌరవ వేతన చెల్లించాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈఅంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్‌తో చర్చించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

## నేరేళ్ల వేణుమాధవ్ వర్ధంతి

**చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** మిమిక్రీ మాస్ట్రో డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ వర్ధంతి సభ ఆదిలీల ఫౌండేషన్ మిమిక్రీ కళాకారుల సంక్షేమ సంఘం నిర్వాహణలో ఏపి భవన్ సహకారంతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన స్థానిక మిమిక్రీ కళాకారులు వివిధ గళాలను అనుకరిస్తూ ప్రతిభ ప్రదర్శించి ప్రేక్షకులను ఆశ్చర్య ఆనంద భరితులను చేశారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు జివిఎన్ రాజు కార్యక్రమ వివరాలు విలేకరులకు తెలిపారు. ఢిల్లీ ప్రదర్శనలో పేరడీ గురుస్వామి, మల్లం రమేష్, భవిరి రవి, అంజన్‌కుమార్ వంటి ప్రముఖ కళాకారులతో పాటు వర్ధమాన కళాకారులు మెగ్య తేజావత్, రమేష్ రెహమాన్ తదితరులు వేణు మాధవ్‌కు నివాళులర్పించారు. ఆదిలీల ఫౌండేషన్ ఆదినారాయణ కార్యక్రమాన్ని సమన్వయ పరచగా ఎపిభవన్ ప్రత్యేక అధికారి అర్జా శ్రీకాంత్ సహకారం అందించారు. ప్రముఖులు తేజ్ పాల్ సింగ్, సహరావత్, వేణు మాధవ్ సతీమణి శోభావేణుమాధవ్ పాల్గొన్నారు .

### నేటికీ భారతీయ కుటుంబాల్లో

## మానవత్వపు విలువలు మిగిలే ఉన్నాయి

**చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** అనుబంధాలు, ఆప్యాయతలు, ప్రేమానురాగాలు, మానవత్వపు విలువలు నేటికీ భారతీయ కుటుంబ వ్యవస్థలో మిగిలేవున్నాయని ప్రముఖ సాహితీవేత్త బైస దేవదాసు అన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మానవతావాది ఏకా నాగరాజ రామమోహన్ రావు ఆయన భార్య ఏకా పద్మ పేరుపై పేరు పొందిన వైద్యులకు స్మారక పురస్కారాలు ఇవ్వడం చాలా సమూచితంగా ఉందని అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అవంతి డిగ్రీ అండ్ పీ. జీ. కళాశాల డైరక్టర్ డాక్టర్ దంతుర్తి వెంకటరావు అధ్యక్షతన శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య, శ్రీత్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో కళా సుబ్బారావు కళా వేదికలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకురాలు ఏకా పద్మ స్మారక పురస్కార ప్రధానోత్సవ సభను నిర్వహించారు. ఈ పురస్కారాన్ని డాక్టర్ ముదావత్ కిషన్‌కు ఏకా పద్మస్మారక పురస్కారం అందించి గౌరవించారు. సాహితీ వేత్త పొత్తూరి జయ లక్ష్మి, ఆచార్య చాణక్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీ. రుద్రవీణ బాల సుబ్రహ్మణ్యం, పురస్కార ప్రదాత పద్మ ఆప్టికల్స్ అధినేత ఏకా నాగరాజు రామమోహన్ రావు, ఏకా వెంకట ధర్మ సంవర్ధిని తదితరులు పాల్గున్నారు.డాక్టర్ ముదావత్ కిషన్ ను నిర్వాహక సంస్థ పక్షాన సభలో పాల్గొన్న అతిథులు ఘనంగా సత్కరించి, ఏకా పద్మ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. పురస్కార స్వీకర్త డాక్టర్ ముదావత్ కిషన్ సభా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ కవి లంకా వెంకట సుబ్రహ్మణ్యం సభకు స్వాగతం పలికారు.

## సమాచార చట్టం జిల్లా అధ్యక్షులుగా కోళ్ళ సురేష్



నియామక పత్రం అందుకుంటున్న సురేష్

**దోమ. జూన్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగ పడుతుందని వికారాబాద్ జిల్లా సమాచార హక్కుచట్టం నూతన అధ్యక్షులు కోళ్ళ సురేష్ అన్నారు. ఆదివారంనాడు హైదరాబాద్‌లో ప్రెస్‌క్లబ్‌లో జాతీయ, రాష్ట్ర సమాచార హక్కుచట్టం సాధన కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా దోమమండలము బొంపల్లి గ్రామము మాజీ సర్పంచ్ కోళ్ళ సురేష్ ను వికారాబాద్‌జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు శ్రవంతి చేతుల మీదుగా నియామకపత్రంఅందుకున్నారు. ఉపాధ్యక్షులుగాషేక్‌గౌస్, కార్యదర్శులుగా నరేష్, సాయిరాం, నియమించినట్లు సురేష్ తెలిపారు. ప్రభుత్వం చేస్తున్నకార్యక్రమాలు, అన్నిప్రభుత్వశాఖల కార్యాలయములల్లో ప్రజలకు అవసరమయ్యే సమాచారాన్ని తీసుకునేందుకు ఈ చట్టం ఎంతో పనిచేస్తుందని అందుకు అధ్యక్షులుగా నియమితులైన నేను ప్రజలకు చేరువలో ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నట్లు తెలిపారు.

## పిచ్చిమొక్కలను తొలగించాలి



కాలువలలో మొలిచిన పిచ్చిమొక్కలు

**పెద్దేముల్, జూన్ 22, ప్రభాతవార్త:** కోటపల్లి కాలువలలో మొలిచిన పిచ్చి మొక్కలను ఉపాధి హామి పనుల ద్వారా తొలగించాలని ఆయా గ్రామాల రైతులుడిమాండ్ చేస్తున్నారు. కాలువలలో పిచ్చి మొక్కలు మొలవడం వల్ల ప్రాజెక్టు ద్వారా వదిలే నీరు సక్రమంగా పంట పోలాలకు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పిచ్చి మొక్కలు మొలవడం ద్వారా డ్రాపులు, తూముల షట్టర్లు కూడా ధ్వంసం అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పిచ్చి మొక్కలనుతొలగిస్తే ఆయా గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. ఎక్కడ చూసిన కాలువలలో పిచ్చిమొక్కలు మొలిచి కాలువల ఉనికి లేకుండాపోతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోట్ల రూపాయిలు వెచ్చించి ప్రాజెక్టు, కాలువల నిర్మాణం చేపట్టిన చిన్నపాటి మరమ్మత్తులు చేయకపోవడంతోకాలువలుకూరుకుపోతున్నాయనిరైతులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కాలువలలో మొలిచినపిచ్చిమొక్కలను ఉపాధి పనుల ద్వారా తొలగించి రైతులకు మేలు చేకూరేలా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి**



టీ టైమ్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో నూతనంగాఏర్పాటుచేసినటీటైమ్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మిద్దెవంశీ,శశిధర్‌లను ఆయన అభినందించారు. బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, అత్తాపురంమహేందర్ రెడ్డి, చేగు సుధాకర్, రంగన్నగౌడ్,అనిల్‌కుమార్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, ఆంజనేయులు, గణేష్ నాయక్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జూన్22, ప్రభాత వార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి. వెంకటేష్ తెలిపిన కథనం ప్రకారం పట్టణ సమీపంలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు ఎదుట రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. కల్వకుర్తి వైపు నుండి మధ్యప్రదేశ్ కు వెళుతున్న కాటన్ లోడ్‌తో వెళుతున్న లారీ ఎంపి 07హెచ్‌బి 3745 అదే రూట్‌లో వెళుతున్న బైకు టిఎస్ 07జిఎస్ 1331 ఢీ కొట్టిందన్నారు. దీంతో బైక్ నడుపుతున్న ముర్తోజపల్లి గ్రామానికి చెందిన కాలే మహేందర్ నాథ్ అలియాస్ టిల్లు( 23) లారీ కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే కన్నుమూశాడు. యువకుడు మృతితో ముర్తుజపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వెల్లడించారు.

**ఎమ్మెల్యే పరామర్శ.....**

ఆమనగల్లుపట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన కాలే మహేందర్‌నాథ్ కుటుంబసభ్యులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపరామర్శించారు. హైదరాబాద్ నుండి నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యేరోడ్డు ప్రమాదం తెలుసుకుని అక్కడి చేరుకున్నారు. ఘటన వివరాలను తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, జూన్ 22, ప్రభాతవార్త :**

మైటాస్ సబ్ స్టేషన్‌లోని 11కేవీ వెంకట్ సాయి ఫీడర్‌లో నేడు ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు అలాగే 11కేవీ కెఎన్‌ఆర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జర్నలిస్ట్ కాలనీ, బండారిలేఅవుట్ ప్రాంతం, భీమ్‌రాజ్ వెంచర్, భవ్యాస్ ఆనంద్, కెటిఆర్ కాలనీ, నిజాంపేట్, ప్రతాప్ రెడ్డి లేఅవుట్, మధురానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఓ ప్రకటలో తెలిపారు.

# యువత క్రీడల్లో మరింతగా రాణిస్తేనే సమాజంలో గుర్తింపు

**ఘట్‌కేసర్, జూన్22, ప్రభాతవార్త:** యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు సహకారం అందిస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మర్రిపల్లిగూడలోని ఎస్‌ఎన్ క్రికెట్ మైదానంలో వారు క్రికెట్ బ్యాటింగ్ చేసి ఎంపిఎల్ సీజన్ 5ని ప్రారంభించారు. క్రికెట్ జట్లు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి మ్యాచ్‌ను ఆరంభించారు. మాజీ ఎంపిపి-వైఎస్ రెడ్డి ట్రస్టు చైర్మన్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి తన ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యత కలిగిన యువత ఎంతో మంది ఉన్నారని వారిని ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లలో గెలుపు ఓటములు కాకుండా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తినిప్రదర్శించాలనివారు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపు మల్లేశ్, మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ వార్డుసభ్యులు కొరుటోతు నాగరాజు, వివి.వెంకటనారాయణ, సాయికుమార్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, చిలుగూరి లక్ష్మయ్య, మద్ది రవిగౌడ్, అశోక్, నిర్వాహకులు పాల్గొన్నారు.



పోటీలలో డ్రెస్ అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావనియాదవ్

## నర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంట్లవెల్లి మాజీ సర్పంచ్ బాదేపల్లి సిద్ధార్థ తల్లి నర్సమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నేతలు ఇబ్రహీం, కర్రోళ్ల సురేందర్, జాంగారి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్, కరుణాకర్, నేతలు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లింగారం యాదయ్య, నాగి సాయిలు, సింగపాగ జంగయ్య, డాక్టర్ బుచ్చన్న, అర్జున్ లక్ష్మణ్, కొప్పునూరి ప్రవీణ్, కావలి జగన్, జాంగారి జంగయ్య, జేఏసీ నేతలు జనార్ధన్, అర్జునప్ప, టెలిఫోనన వెంకటయ్య, గొర్ల రాము, కాశన్న, రంగయ్య, చంద్రయ్య, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ బోర్డు సభ్యుడు సదాశివరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప, వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూరు బసవేశ్వర్, వ్యాపారవేత్త దండు వాసు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, జాంగారి రవి, మార్గం రాజేష్, రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**రంగారెడ్డి అర్బన్, జూన్22, ప్రభాతవార్త:-** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కొప్పు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2001-2002 పదవ తరగతి బ్యాచ్ తన స్నేహితుడు కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి పూనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తినడం కాదు స్నేహితులు మరణించిన తర్వాతకూడా తనకుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని తోటి స్నేహితుడైన అశోక్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు. తమ బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడం లో ముందుటామని తెలిపారు. ఈసందర్భంగాకుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ను తోకముడిచేలా చేసిన ఘనత మన సైనిక దళాలదే

**టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 22, ప్రభాతవార్త**

భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌పై చేసిన దాడులపై ప్రజలందరూ గర్వించారనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని తిరిగి తన స్వగృహానికి చేరుకున్న సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైనికుడుగా క్రియాశీలక పాత్ర పోషినందుకు అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్, వారి కుటుంబ సభ్యులను అభినదించి సన్మానించారు.

ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల ప్రధమ పుత్రుడు సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైన్యంలో పని చేస్తూ భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొని 140 కోట్ల భారతీయుల కోసం చేసిన పోరాటంలో తన ధైర్య సాహసాలను మరవలేమని అన్నారు. ఉగ్రవాదులను ప్రేరిపిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పేందుకు భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైనికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని, సిందూర్ సైన్యానికి సెల్యూట్ అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రవి గౌడ్, మధుమోహన్, హేమంత్, మధుమోహన్, జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఆర్ఎం సురేష్, మనోజ్, రవి ముదిరాజ్, అనిల్, సత్య పాల్, తుకారం, రవి పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులో వంద మొక్కలు నాటాలి



: సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్థన

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బూతులో వంద మొక్కలు నాటాల్సిందిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పర్యావరణ నియోజకవర్గ ఇంచార్జి పాలమూరు విష్ణువర్థన్ రెడ్డితో పాటు సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందరన రెడ్డి, ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ కక్కునూరి వెంకటేష్ గుప్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్థన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల పిలుపు మేరకు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులో వంద మొక్కలు నాటే కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పోలింగ్ బూతులలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు. భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా అన్ని పోలింగ్ బూతులలో వంద మొక్కలు నాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, శ్యామ్ సుందర్ రెడ్డి, అనిల్‌కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణం..!

**ఆదివాసీ గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ప్రధానంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే కారణమని షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకుడు, ఆదివాసీ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటగిరి ఫోన్ చేసి విచారణకు హాజరుకావాలని తెలిపినట్లు రఘు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రఘు నాయక్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఫోన్ ట్యాప్ చేయడం దారుణమైన చర్య అని, దీనికి పాల్పడినవాళ్లు సిగ్గుతో తల దించుకోవాలని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగ్ కారణంగా తెలుస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఫోన్‌తో పాటు గల్లీ లీడర్ ఫోన్ వరకు అనేక మంది జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు, వ్యాపారస్తుల ఫోన్లు ట్యాపింగ్ చేశారని, ఇందులో భాగంగానే తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. 2022 నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లుగా ఆరోపణలు చేశారు. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నేతల పేర్లు జాబితాలో ఉన్నాయని, ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదని విచారం వ్యక్తం చేశారు.

## ఆదరణ ఫౌండేషన్, రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు...

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 22, ప్రభాతవార్త :**

సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్‌లో అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ మణికుమార్, దయాకర్, మణి, ప్రశాంతి, ప్రిన్సి, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళాత్మక చిత్రకళ బియాండ్ ది బ్రష్ చిత్రకళా ప్రదర్శన సాంస్కృతికశాఖ సంచాలకుడు

**డా. మామిడి హరికృష్ణ**

**రవీంద్రభారతి, జూన్ 22 ప్రభాతవార్త :**

చిత్రకళ అనేది కళాకారుడి ప్రతిభకు అద్దంపట్టే దర్పణమని, విషయంపట్ల పరిజ్ఞానం పట్టుకు నిదర్శనమన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ కళాత్మక చిత్రకళ బియాండ్ ది బ్రష్ అని, సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యేరీతిలో కళాకారుడు అందించిన చిత్రరూప ప్రతిరూపమని ఆయన విశదీకరించారు.

ఈమేరకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, పికాస్సో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో బియాండ్ ది బ్రష్ పేరున నేటి నుండి 3రోజులపాటు రవీంద్రభారతిలో ఉదయం 11నుండి రాత్రి 7గంటల వరకు తెరచివుంచే చిత్రకళ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పికాస్సో సంస్థ వ్యవస్థాపక సంచాలకుడు బైరు రమేష్, బి.ఎస్.రాములు, కె.రజనీప్రియ, శ్రీదేవి, ఎం.వి.రమణారెడ్డి, అయినపూడి శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేష్ చిత్రకళాకారులు ఎం.పూజమాధురి, శివ, పద్మావతి, రమ్య తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు.

చిత్రలేఖనం అద్భుతమైన కళ అన్నారు.

ఈ సందర్భంగా బైరు రమేష్ మాట్లాడుతూ తమ ఎంతోమంది ఔత్సాహిక విద్యార్థులకు చిత్రకళలో సంపూర్ణ శిక్షణ ఇవ్వడం జరుగుతూనే ఉందని, ఇప్పటికే అనేక చిత్రకళా ప్రదర్శనలు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. 3రోజులపాటు జరిగే ఈ బియాండ్ ది బ్రష్ చిత్రకళ ప్రదర్శనకు పెద్దయెత్తున చిత్రకళ అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆస్వాదించి, కళాకారులను ప్రోత్సహించడంతోపాటు ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

## అల్పాహార విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఆదివారం న్యూసిటీ కాలనీలోని కరుణాకర్ గృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఎమ్మెల్యే శంకర్‌తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన నేత రఘు నాయక్, సీనియర్ జర్నలిస్టు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, మైనార్టీ నాయకుడు మహ్మద్ ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అగ్గనూరు బస్వం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ప్రవీణ్, అశోక్, డాక్టర్ రమేష్ బండారిలు పాల్గొన్నారు. అల్పాహార విందు అనంతరం ఎమ్మెల్యే శంకర్ ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు తన కుటుంబ సభ్యుల లాంటివారని అన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభం..

**నిజాంపేట్, జూన్ 22, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్లు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో ఆదివారం కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కాలనీలలో పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, కొలన్ లక్ష్మారెడ్డి, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, రామచంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బిక్కన్ షా, శ్రీనివాసరాజు (మీసాల రాజు), సత్తిరెడ్డి, మోరంపూడి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, హరిబాబు, రఘు, రమా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యువ నాయకుల చేరిక

**జీడిమెట్ల, జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ యువకులు బి .శేఖర్, బి రాజు వారి మిత్రుబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, ఎక్స్‌వార్డుమెంబర్ శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షులు ఎండి.లాయక్, గణేష్, బి. శివ, జాకీర్, మైనారిటీ అధ్యక్షులు షఫీ, కె .యెల్ల రెడ్డి, అజయ్, గఫ్ఫార్, ఫారీన్ ఖాన్, ఎండీ అసిఫ్, మహేందర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**జీడిమెట్ల, జూన్ 22, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సాయికుమార్ రెడ్డికి రూ.60,000, కర్ణాకమనికి రూ.34,000, లలిత భాటికు రూ.44,000, సుభాద్రకు రూ.60,000, ముత్యాపాగ కవితకు రూ.40,000 సిఎంఆర్‌ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సిఎంఆర్‌ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్‌ఆఫ్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రూ.15 లక్షలు నకిలీ కరెన్సీ పట్టివేత..

**కొంపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** నిందితుడి అరెస్ట్, రిమాండ్ 15 లక్షల విలువైన నకిలీ కరెన్సీ చలామణికి ప్రయత్నించిన వ్యక్తిని బాచుపల్లి పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని నకిలీ కరెన్సీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ప్రతిపత్తి ప్రేమ్చంద్ అనే వ్యక్తికి మహారాష్ట్రలోని పూణేకు చెందిన రాకేష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. నకిలీ కరెన్సీ నోట్లను పంపిణీ చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించే పద్ధతి గురించి రాకేష్ ప్రేమ్‌చంద్‌కు వివరించాడు. రాకేష్ సూచనల మేరకు ప్రేమ్‌చంద్ నకిలీ కరెన్సీని కమిషన్ కోసం హైదరాబాదులోని వ్యక్తులకు సరఫరా చేయడానికి అంగీకరించాడు. దీంతో శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు నిజాంపేట గ్రామంలోని ఆర్చ్ సమీపంలో ప్రేమ్‌చంద్ 500 విలువ కలిగిన 15 లక్షల నకిలీ కరెన్సీ నోట్లను డెలివరీ చేయడానికి సిద్ధమవుతుండగా బాచుపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద గల 15 లక్షల విలువైన నకలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నుండి రెడ్మి ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ప్రత్తిపాటి ప్రేమ్‌చంద్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా న్యాయమూర్తి నిందితుడిని జుడిషియల్ కస్టడీకి తరలించమని ఆదేశాలిచ్చారు. విశ్వాసనీయ సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి నకిలీ నోట్ల చలామణిని అడ్డుకొని నిందితుడిని అరెస్టు చేసినందుకు బాలానగర్‌డిసిపికే.సురేష్ కుమార్ ఐపిఎస్ అభినందించారు. పోలీసులను సమన్వయపరిచి సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నందుకు కూకట్పల్లి ఏసీబీ రవికిరణ్ రెడ్డిని, బాచుపల్లి సీఐ ఉపేంద్రరావును, ఎస్సై కేశ్రీనివాసును,అతనిటీంనుడిసిపి అభినందించారు.

## గోశాల సందర్శించిన సత్యం ట్రస్ట్ నిర్వాహకులు...

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 22, ప్రభాతవార్త :**

శంషాబాద్ ఎయిర్పోర్ట్ దగ్గరలో ఉన్న, గగన్ పాడులోని సత్యం శివం సుందరం గోషాలని, సత్యం చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం వారు సందర్శించారు. ఈ సందర్భంగా గోవులకు ఆహారమైన పచ్చ గడ్డి, చిట్టు, తౌడు, బెల్లం, పల్లీలు, అరటిపండ్లు, కూరగాయలు మొదలైనవి అన్ని, గోవులకు ఆహారంగా వాటిక అందించారు. ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విధంగా ప్రతి ఒక్కరూ, తమ హిందూ ధర్మంగా, ఇలాంటి సేవా కార్యక్రమంలలో పాలుపంచుకోవాలని, తన వంతు సహాయ, సహకారాలను అందించి, గోవులను, గోసంపదలను సంరక్షి ంచుకోవాలని తద్వారా తమ సంపూర్ణ అభిమానాన్ని చాటుకోవాలని తెలియజేశారు. అలాగే గోవుల అభివృద్ధికి తగిన తోడ్పాటు చేయాలని వేడుకుంటున్నానని అన్నారు. నా పిలుపుకి తక్షణంస్పందించి, విరాళాలు ఇచ్చిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ అమౌంట్ అంతా సత్యం శివం సుందరం చారిటబుల్ ట్రస్ట్ కి డైరెక్ట్ గా వారి అకౌంట్లోనే పడేటట్లుగా చేశారు. వీరందరికీ ఆ గోమాతల్లి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలను, సుఖసంతోషాలను, సుఖశాంతులు విరివిగా ఇవ్వాలని, ఆగోవుపాదాలకునమస్కరించివేడుకుంటున్నానని అన్నారు ఆయనతోపాటు ట్రస్ట్ నిర్వాహకులు అరవింద్, రమాదేవి పాల్గొన్నారు.